మనసులో మాట

KANCHARLA

నిజమే మా నిజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | ఏలూరు

ఆదివారం 24 మే 2026 పేజీ 1

గోదావరి పుష్కరాలకు వైభవంగా ఏర్పాట్లు

- ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

గోంగూరలంకను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు

తూర్పు గోదావరి జిల్లా బ్యూరో రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 23:

గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని స్థాయిల్లో చర్యలు చేపడుతోందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గంలోని వాడపల్లి సమీప గోంగూరలంక ప్రాంతాన్ని స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తదితర అధికారులతో కలసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాతో కలసి ముఖ్యమంత్రితో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఘాట్ల ఆధునికీకరణ, రహదారుల విస్తరణ, యాత్రికులకు అవసరమైన సౌకర్యాల కల్పన వంటి అంశాలపై సమగ్రంగా

..మిగతా 2లో

అభివృద్ధి పనులకే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం

- గౌతమి గ్రంథాలయం వద్ద రూ.8 లక్షలతో బీటీ రోడ్డు శంకుస్థాపన
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 23:

కూటమి ప్రభుత్వం నగర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. స్థానిక గౌతమి గ్రంథాలయం వద్ద సుమారు

..మిగతా 2లో

సమాజంలో నిరాదరణకు గురైన కుటుంబాలకు అండగా నిలవాలి

- పీ-4 కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంగా మార్చాలి
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

8

కాకినాడ జిల్లాలో ఆపరేషన్ క్లీన్ స్వీప్

- నగర సుందరీకరణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపు

కాకినాడ (మనసులో మాట) మే 23

కాకినాడ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, కాకినాడ కార్పొరేషన్ పరిధిలో పరిసరాల పరిశుభ్రతను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావులతో కలిసి శనివారం ఉదయం స్థానిక గాంధీనగర్ పార్క్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా

..మిగతా 2లో

నేటి నుండి రంపచోడవరంలో ఆదివాసి రేలా ఉత్సవాలు

- మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలు
- ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుదాం
- ఆదివాసి హక్కులకై పోరాడుదాం
- ఆదివాసి గిరిజన సంగం రాష్ట్ర కమిటీ సభ్యుడు కాక అర్జున్ దొర

ఎటపాక(మనసులో మాట),మే 23:

పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంలో నేటి నుండి మూడు రోజులపాటు ఆదివాసి రేలా ఉత్సవాలను జయప్రదం చేయాలని అలాగే ప్రతి గిరిజన గ్రామాల్లో నుండి ఆదివాసి ముద్దుబిడ్డలు ప్రతి ఒక్కరు కదిలి రావాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కాక అర్జున్ దొర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవుల మధ్య పుట్టి పెరిగి ప్రకృతిని తల్లిగా భావించే ఆదివాసి జాతి ఈ దేశానికి మూల స్తంభం అన్నారు. వందల సంవత్సరాలుగా తమ భాష నృత్యం, సంగీతం,కళలు మరియు ఆచారాలను

..మిగతా 2లో

ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం

- వేసవి తాపంతో అల్లాడిన ప్రజలకు ఉపశమనం
- నేలకొరిగిన చెట్లు, కరెంటు స్తంభాలు, అరటి తోటలు

8

కాలుష్య రహిత పుష్కరాల నిర్వహణే

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

2

నేటి నుండి రంపచోడవరంలో ఆదివాసి రేలా ఉత్సవాలు

(మెదటిపేజీ తరువాయి)

కాపాడుకుంటూ వస్తున్న ఆదివాసి సమాజం నేడు తన అస్తిత్వం హక్కులను నిలుపుకునే పోరాటంలో ఉందని అన్నారు. ఆదివాసి రేల అనేది ఒక పాట కాదు అది ఆదివాసి వ్యక్తి కరణ అన్నారు. పండుగలు, పొలాల్లో, అడవులలో పాడే రేల పాటలను పూర్వీకులు జ్ఞానాన్ని, ఆనందాన్ని భావితరాలకు అందించే వారధి అని, ఇదే మన జీవితం ఇదే మన గుర్తింపు అని అన్నారు. నేటి నుండిమే 24,25,26 తేదీలలో రంపచోడవరం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్లో ఆదివాసి రేలా ఉత్సవాలలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

కాలుష్య రహిత పుష్కరాల నిర్వహణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- **డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డీ నరసింహ కిషోర్**

రాజమహేంద్రవరం ప్రతినిధి (మనసులో మాట), మే 23:

రానున్న గోదావరి పుష్కరాలను కాలుష్య రహితంగా నిర్వహించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్, నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాతో కలసి పుష్కర ఘాట్ వద్ద ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటన ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఈ నెల 25న రాజమహేంద్రవరంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో అధికారులతో కలసి ఏర్పాట్లను సమీక్షించినట్లు తెలిపారు. గోదావరి పరీవాహక ప్రాంతంలో కాలుష్య నిర్మూలన, పుష్కరాల నిర్వహణకు అవసరమైన చర్యలపై డిప్యూటీ సీఎం ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు. ఆదివారం రాత్రి ఉప ముఖ్యమంత్రి రాజమహేంద్రవరానికి చేరుకోనున్నారని, సోమవారం ఉదయం పుష్కర ఘాట్ నుంచి కోటిలింగాల రేవు వరకు బోటు ద్వారా వివిధ ఘాట్లను పరిశీలించనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే నల్లా ఛానల్‌ను కాలుష్య రహితంగా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలను కూడా పరిశీలించనున్నారని చెప్పారు. అనంతరం రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో గోదావరి పుష్కరాల నిర్వహణపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గోదావరి పవిత్ర నది అయినప్పటికీ ప్రస్తుతం కాలుష్య సమస్య తీవ్రమవుతోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇప్పటి నుంచే ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటే రాబోయే పుష్కరాలను ఆరోగ్యవంతంగా, పరిశుభ్రంగా నిర్వహించవచ్చన్నారు. రాబోయే ఏడాది కాలాన్ని సద్వినియోగం చేసుకుని శాఖల మధ్య సమన్వయం, ప్రజాప్రతినిధుల సూచనలతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి కాలుష్య రహిత పుష్కరాల నిర్వహణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాకినాడ జిల్లాలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రారంభం

(మెదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం క్యాంపెయిన్ మోడ్‌లో రాబోయే నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని, ఇది విజయవంతం కావడానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. శానిటేషన్ సిబ్బంది కేవలం ఒకరోజు వచ్చి శుభ్రం చేసి వెళ్ళిన తర్వాత, ప్రజలు మళ్ళీ పాత పద్ధతిలోనే రోడ్లపై చెత్త వేస్తూ ఉంటే సమాజంలో ఎటువంటి మార్పు రాదని పేర్కొన్న ఆయన నగరంలో కేవలం 7,800 మంది శానిటేషన్ సిబ్బంది మాత్రమే ఉన్నారని, వారితో పాటు నగరంలోని 6 లక్షల మంది ప్రజలు కూడా ప్రతి ఒక్కరూ ఒక శానిటేషన్ వర్కర్‌గా బాధ్యతను నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ప్రజలు బయట ఎక్కడపడితే అక్కడ కాకుండా, కనీసం తమ ఇంటి పరిసరాల వరకు శుభ్రత చూసుకుంటే చాలని, చెత్తను బయట పారేయకుండా తడి పొడి చెత్తగా విడగొట్టి ప్రతిరోజూ ఇంటి వద్దకు వచ్చే మున్సిపల్ కలెక్షన్ సిబ్బందికి మాత్రమే అందించి ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా సహకరించాలని కోరారు. మనం మన వ్యక్తిగత శుభ్రతకు, బాహ్య సౌందర్యానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, అంతే ప్రాధాన్యతను మన నగరం వీధుల శుభ్రతకు కూడా ఇవ్వాలని హితవు పలికారు. మన నగరం, వీధులు అనేవి మన వ్యక్తిత్వానికి ప్రతిరూపాలని, బయటి నుంచి వచ్చే వారికి మన నగర ప్రజల హైజీన్ విధానాలపై తప్పుడు ఇంప్రెషన్ కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన నగరాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దేందుకు వేసిన ఈ ముందడుగు లో కాకినాడ ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రకృతికి మనం ఇచ్చిందే తిరిగి వస్తుంది. ప్లాస్టిక్ రహిత, పరిశుభ్ర సమాజం కోసం ప్రతి ఒక్కరూ చేతులు కలపాలన్నారు.

గోదావరి పుష్కరాలకు వైభవంగా ఏర్పాట్లు

(మెదటిపేజీ తరువాయి)

చర్చించినట్లు తెలిపారు. పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించినట్లు వెల్లడించారు.బ గోంగూరలంక ప్రాంతాన్ని పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేసే క్రమంలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్థానిక ఎమయ ముప్పిడి వెంకటేశ్వర రావు ఆలోచన చెయ్యడం ద్వారా గోంగూరలంక ప్రాంతంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశామని తెలిపారు. థీమ్ పార్కు కోసం ముందుకు వచ్చిన ప్రతినిధులు ఆలోచన చెయ్యడం వల్ల వాస్తవ పరిస్థితులను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడం కోసం అధికారులతో కలసి ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. గోదావరి నది మధ్యలో ఉండటం వల్ల ఇక్కడి నేల స్వభావం, పర్యావరణ పరిస్థితులు, అభివృద్ధి అవకాశాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. అన్ని అంశాలు అనుకూలిస్తే పుష్కరాల నాటికి ఈ ప్రాంతంలో ప్రత్యేక థీమ్ పార్కును అభివృద్ధి చేయాలనే ఆలోచన ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. మరో 15 నుంచి 20 రోజుల్లో సంబంధిత శాఖలతో సమావేశం నిర్వహించి పూర్తి స్థాయి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గోంగూరలంక ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పుష్కరాల సందర్భంగా దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ రెవెన్యూ, ఇరిగేషన్, పర్యాటక శాఖల సమన్వయంతో గోంగూరలంక ప్రాంతంలో క్షేత్ర స్థాయి పరిశీలన నిర్వహించినట్లు తెలిపారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలపై అధ్యయనం చేసి, అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఈ పర్యటనలో టూరిజం ప్రాంతీయ సంచాలకుడు ఎన్‌వీవీఎస్‌ఎన్ మూర్తి, గోదావరి హెడ్‌వర్క్స్ ఈఈ జీ శ్రీనివాసరావు, జిల్లా టూరిజం అధికారి పీ వెంకటాచలం, తహసీల్దార్ డీ దుర్గాప్రసాద్, ఎంపీపి కాకర్ల నారాయుడు, స్థానిక నేతలు సూరపని సూర్య భాస్కర రామ్మోహన్, బేతిన నారాయణ, సుంకర సత్తిబాబు, బొడపాటి వెంకట ముత్యాలరావ్, కాకర్ల బ్రహ్మాజీ, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం

(మెదటిపేజీ తరువాయి)

రూ. 8 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం నగరంలోని మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. ముఖ్యంగా రద్దీగా ఉండే ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులు, ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. గౌతమీ గ్రంథాలయం చుట్టుపక్కల నివసించే ప్రజలు, విద్యార్థులు, పుస్తక ప్రేమికులు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకే ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు వివరించారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో విద్యార్థుల రాకపోకలు అధికంగా ఉండటంతో పాటు సమీపంలో ఆసుపత్రి కూడా ఉండటం వల్ల ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని బీటీ లేయర్‌ను పూర్తిగా పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే వాసు స్పష్టం చేశారు. "ప్రజలకు అవసరమైన పనులకే మా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంది. రాజకీయ ప్రదర్శనలు కాదు, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధే మా లక్ష్యం" అన్నారు. ఇదే సందర్భంలో సమీపంలోని 35వ వార్డులో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సమీపంలో రూ.50 లక్షలతో 15 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు కమ్ డ్రెయినేజ్ పనులను పూర్తిచేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నుంచి బాబా గుడి వరకు ఇరు వైపులా మేజర్ డ్రెయిన్స్ నిర్మాణానికి రూ.80 లక్షలు మంజూరు చేయించామని వెల్లడించారు. తుమ్మలోవ ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గత ఐదేళ్లలో ప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శించారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఇర్కులిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

రానున్న ఐదు రోజుల్లో కోనసీమలో అత్యధిక ఉష్ణోగ్రతలు :కలెక్టర్

అమలాపురం(మనసులోమాట) మే 23:

రానున్న ఐదు రోజులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా 19 మండలాల పరిధిలో సుమారుగా 41 డిగ్రీల నుండి 54 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యేందుకు అవకాశం ఉందని రియల్ టైం గవర్నెన్స్ ద్వారా వాతావరణ కేంద్రం తెలిపిందన్నారు. కావున రాబోయే 5 రోజులు కోనసీమ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అయితే వర్షపాతం పరంగా రానున్న 5 రోజులకు ఎటువంటి ముందస్తు ప్రత్యేక హెచ్చరికలు జారీ కాలేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న వేళల్లో బయటకు వెళ్లకుండా ఉండాలని, తగినంత నీరు తీసుకోవాలని, వృద్ధులు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రజలకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేలా రద్దీగా ఉన్న ప్రాంతాలు, ప్రజలు ఎక్కువగా తిరిగే చోట్ల చల్లని మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. వడ గాలుల నుంచి ఎలా రక్షించు కోవాలో ప్రజలకు అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయి అధికారులు సూచించారు. సామాజిక మాధ్యమాల ద్వారా నిరంతరం సమాచారాన్ని చేరవేయాలన్నారు. ఎండ తీవ్రత నేపథ్యంలో బయటకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకుండా ఉండాలన్నారు. మరోవైపు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న మూగ జీవులు, పక్షులకు కూడా నీటి తొట్టెలు, మట్టి కుండలతో త్రాగు నీటిని ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా త్రాగు నీటి కొరత రాకుండా చూడాలన్నారు.నీటి ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని స్పష్టం చేశారు. 2015లో బలమైన ఎల్ నినో కారణంగా 50.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డు అయ్యిందని. ఈ ఏడాదిలోనూ ఎల్ నినో ప్రభావంతో ఇప్పటి వరకూ 48 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు వెల్లడించారు.

చీపురు పట్టి రోడ్లు శుభ్రపరచిన ఎమ్మెల్యే...

పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం....

ఎమ్మెల్యే రోషన్ కుమార్.....

చింతలపూడి (మనసులో మాట) మే 23 :

ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎమ్మెల్యే రోషన్ కుమార్ చింతలపూడి పట్టణంలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్మికులతో కలిసి

స్వయంగా చీపురు పట్టి రోడ్లను శుభ్రపరుస్తూ, చెత్తను డస్ట్ బిన్ లో వేస్తూ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛమైన చింతలపూడి నిర్మాణానికి పట్టణ పౌరులు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో కూటమి నేతలు పాల్గొన్నారు.

2050వ రోజుకు స్వర్ణాంధ్ర అన్నదాన సేవలు

25,000 మంది స్వచ్ఛంద సేవకులు సేవలందించారు

12 లక్షల మంది లబ్ధిదారులకు అన్నదాన సేవలు

సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు : స్వర్ణాంధ్ర రాంబాబు

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 23:

నిరాశ్రయులు, అవసరార్థుల కోసం 'స్వర్ణాంధ్ర' సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత మొబైల్ అన్నదాన సేవలో నేటికి 2050వ రోజుకు చేరినట్లు స్వర్ణాంధ్ర నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు తెలిపారు. ఈ మేరకు శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్ద నిర్వహించిన అన్నదాన వడ్డింపు సేవలో రాంబాబు స్వయంగా పాల్గొని సేవలందించారు. ఈ సందర్భంగా దాతల దగ్గర నుండి సేకరించిన దుస్తులను ప్రత్యేకంగా మామిడి పళ్ళను అవసరార్థులకు అందించారు. రాంబాబు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా స్వర్ణాంధ్ర మొబైల్ ఉచిత అన్నదాన సేవలకు సహకరిస్తున్న దాతలకు నగర ప్రముఖులకు అన్నదాన సేవల్లో పాల్గొంటున్న వాలంటీర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా 25 వేల మంది స్వచ్ఛంద సేవకులు అన్నదాన సేవల్లో పాల్గొనగా 17వేల గంటల సమయాన్ని అన్నదాన సేవలు కోసం వెచ్చించామన్నారు. ఇప్పటి వరకు సుమారు 12 లక్షల మంది లబ్ధిదారులకు అన్నదాన సేవలు అందించినట్లు రాంబాబు తెలిపారు. పుష్కర ఘాట్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సుమారు 500 మందికి ఈ రోజు ప్రత్యేక అన్నదానం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర మేనేజర్ హరికృష్ణ, రాజేష్, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ కణాలపై సర్జికల్ స్ట్రైక్.. చికిత్సలో నవశకం!

రాజమహేంద్రవరం (మనసులో మాట) మే 23:

క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న రోగులకు వైద్య రంగంలో ఓ విప్లవాత్మక ఆవిష్కరణ ఆశాకిరణంగా మారింది. ప్రాణాంతక క్యాన్సర్ కణాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని, చుట్టుపక్కల ఉండే ఆరోగ్యకరమైన కణజాలానికి ఏ మాత్రం హాని కలగకుండా నాశనం చేసే 'ఎంఆర్ లీనాక్' అనే అత్యాధునిక రేడియేషన్ సాంకేతికతను హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి వైద్య బృందం అందుబాటులోకి తెచ్చింది.రాజమహేంద్రవరం నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆంకాలజీ నిపుణుడు దేవ్ నారాయణ దత్త ఈ వినూత్న విధానం గురించి వివరించారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ యంత్రంలో ఎంఆర్ఐ స్కాన్, లీనియర్ యాక్సిలరేటర్ అనే రెండు వ్యవస్థలు ఏకకాలంలో పనిచేస్తాయి.ప్రతి రోజూ చికిత్సకు ముందు రోగి శరీరంలో కణితి ఎక్కడుంది, దాని ఆకారం, పరిమాణం ఎంత అనే కచ్చితమైన వివరాలను ఈ యంత్రం స్వయంచాలకంగా అంచనా వేస్తుంది. కచ్చితమైన అంచనాలతో రేడియేషన్ కిరణాలు వ్యాధిగ్రస్త భాగంపైనే నేరుగా దాడి చేస్తాయి. దీని వల్ల పాత పద్ధతుల్లో ఎదురయ్యే తలనొప్పి, వాంతులు, తీవ్రమైన నీరసం, చర్మ రుగ్మతలు, మూత్రంలో రక్తం పడటం వంటి దుష్ప్రభావాలకు పూర్తిగా తెరపడుతుంది. ముఖ్యంగా మెదడు, ఊపిరితిత్తులు, ప్రోస్టేట్, ప్యాంక్రియాస్, రెక్టల్, గర్భాశయ క్యాన్సర్ల చికిత్సలో ఇది అత్యుత్తమ ఫలితాలను ఇస్తోంది.రోజు వారీగా శరీరంలో వచ్చే మార్పులను పసిగడుతూ దానంతట అదే చికిత్సను మార్చుకునే సామర్థ్యం ఈ యంత్రానికి ఉంది. రోగులు నెలల తరబడి ఆసుపత్రుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, కేవలం ఐదు రోజుల్లోనే పూర్తి స్థాయి చికిత్సను అందించడం దీని ప్రధాన ప్రత్యేకత.దేశంలోనే తొలి సారిగా ఈ టెక్నాలజీని ప్రవేశపెట్టిన యశోద వైద్యశాల, ఇప్పటికే ఎంతోమంది దేశ, విదేశీ రోగులకు విజయవంతంగా ప్రాణదానం చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రతినిధులు వినోద్, ఎస్వీ రామకృష్ణ, వీ సాయికిరణ్ పాల్గొన్నారు.

- **అత్యాధునిక ఎంఆర్ఐ, లీనాక్ సాంకేతికతలతో కేవలం ఐదు రోజుల్లోనే సంపూర్ణ వైద్యం**
- **ఆరోగ్యకరమైన అవయవాలకు హాని లేకుండా పక్కాగా కణితిపైనే రేడియేషన్ దాడి**
- **తలనొప్పి, వాంతులు లాంటి సాధారణ రేడియేషన్ దుష్ప్రభావాలకు శాశ్వత చెక్**
- **మెదడు, ఊపిరితిత్తులు సహా అనేక రకాల క్యాన్సర్ల నివారణలో అద్భుత ఫలితాలు**
- **హైటెక్ సిటీ యశోద వైద్యశాల ఆధ్వర్యంలో అందుబాటులోకి విప్లవాత్మక సేవలు**

డిజిటల్ మహానాడును విజయవంతం చేయాలి

- **క్లస్టర్ ఇన్చార్జిల సమావేశంలో ఎమ్మెల్యే గోరంట్ల**

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 23:

తెలుగువారి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ అత్యంత వైభవంగా నిర్వహించే మహానాడు పండుగ ఈ నెల 27, 28 తేదీలలో ఈ సారి డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నామని, పసుపు పండగను విజయవంతం చేయాలని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ప్రతి క్లస్టర్ వారీగా ఏసీ హాల్ ఏర్పాటు చేసి డిజిటల్ స్క్రీన్ పై రాష్ట్ర పార్టీ కార్యాలయం వద్ద జరిగే మహానాడు వేడుకలను తిలకించే విధంగా కార్యాచరణ చేస్తున్నామన్నారు. ఈ నెల 24వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు గోరంట్ల కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి డిజిటల్ మహానాడును విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మజ్జి పద్మావతి, ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు మత్స్యేటి ప్రసాద్, కడియం మండల టీడీపీ అధ్యక్షుడు వెలుగుబంటి రఘురాం, క్లస్టర్ ఇంచార్జిలు గంగిన హనుమంతరావు, బోడపాటి గోపి, ప్రత్తిపాటి రామారావు చౌదరి, కామిని భాస్కర్, తలారి మూర్తి, శీలం గోవింద్, రొంపిచర్ల ఆంటోనీ, సావాడ శ్రీనివాస్, యాగన రాజేశ్వరరావు, టీడీపీ సభ్యులు పాల్గొన్నారు.

నేదునూరు పెదపేటలో పిడుగుపడి గృహోపకరణాలు దగ్ధం

అయినవిల్లి(మనసులోమాట) మే23:

అయినవిల్లి మండలం నేదునూరు పెదపేట కాలనీలో శుక్రవారం అర్ధరాత్రి భారీ వర్షంతో పాటు ఉరుములు పిడుగులు పడ్డాయి. బూల వెంకటేశ్వరరావు ఇంటి ముందు ఉన్న కొబ్బరి చెట్టు పై పిడుగుపడి కొబ్బరిచెట్టు లో మంటలు చెలరేగాయి. పిడుగు పడిన భారీ శబ్దానికి ఇంట్లో గాఢనిద్రలో ఉన్న కుటుంబ సభ్యులు ఒక్కసారిగా బయటకు పరుగులు తీసారు. ఇంట్లో ఉన్న రెండు టివిలు రెండు ఫ్యాన్లు కాలిపోయాయని,డాబా పై గుంతలు పడ్డాయని ఇంటి యజమాని వెంకటేశ్వరరావు తెలిపాడు. తనకు ప్రభుత్వం వారు ఆదుకోవాలని వెంకటేశ్వరరావు కోరుతున్నాడు.

గ్రామీణ ప్రైవేటు పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరం

- **కార్పొరేట్ పాఠశాలలను వదిలేసి చిన్న పాఠశాలలపైనే దృష్టి పెడుతున్నారంటూ యాజమాన్యాల ఆవేదన**
- **మండలంలోని 13 ప్రైవేట్ పాఠశాలలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నట్టు వెల్లడి**

కాజులూరు మనసులో మాట మే 23

మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో నడుస్తున్న 13 ప్రైవేట్ పాఠశాలల పరిస్థితి ప్రస్తుతం అగమ్యగోచరంగా మారిందని ఆయా పాఠశాలల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచే లక్ష్యంతో గ్రామీణ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులపైనే ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల చిన్న పాఠశాలలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు ఆరోపిస్తున్నారు.

గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ప్రోత్సహిస్తున్నారని, ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను కూడా మధ్యలోనే మార్పిడి జరుగుతున్నాయని యాజమాన్యాలు చెబుతున్నాయి. అయితే పట్టణాల్లో భారీ ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలల విషయంలో మాత్రం అధికారులు అదే స్థాయిలో స్పందించడం లేదని మండిపడుతున్నారు. చిన్న స్థాయిలో నడుస్తున్న గ్రామీణ ప్రైవేట్ పాఠశాలలు తక్కువ ఫీజులతో స్థానిక పిల్లలకు విద్య అందిస్తున్నప్పటికీ, ఇప్పుడు విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో నిర్వహణ భారంగా మారిందని నిర్వాహకులు పేర్కొంటున్నారు. అనేక మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు బకాయి పెట్టడంతో ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించడం కూడా కష్టంగా మారిందని వాపోతున్నారు. విద్యుత్ బిల్లులు, భవన అద్దెలు, వాహనాల నిర్వహణ, పాఠ్యపుస్తకాలు, సిబ్బంది జీతాలు వంటి ఖర్చులు రోజురోజుకూ పెరుగుతుండగా ఆదాయం మాత్రం తగ్గిపోవడం వల్ల పాఠశాలలను ఎలా నడపాలో అర్థం కాని పరిస్థితి నెలకొన్నదని యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కొందరు ఉపాధ్యాయులు నెలల తరబడి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. "ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడం మంచిదే. కానీ గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న చిన్న ప్రైవేట్ పాఠశాలలను పూర్తిగా బలహీనపరచడం సరైంది కాదనీ" అని పాఠశాలల నిర్వాహకులు అభిప్రాయపడుతున్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలపై ఆధారపడి జీవిస్తున్న ఉపాధ్యాయులు, డ్రైవర్లు, ఆయాలు, ఇతర సిబ్బంది భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొంటున్నారు.

విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల మధ్య సమతుల్యత అవసరమని విద్యావేత్తలు సూచిస్తున్నారు. తల్లిదండ్రుల నిర్ణయానికే ప్రాధాన్యం ఇవ్వాలని, ఏ విద్యాసంస్థపైనా అనవసర ఒత్తిళ్లు ఉండకూడదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు విద్యాశాఖ అధికారులు భవిష్యత్తుని ఆలోచించి అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ విధినందిస్తున్న పాఠశాలపై దృష్టి కాకుండా వ్యాపార పరంగా కార్పొరేట్ పాఠశాలలను నడుపుతున్న యాజమాన్యాలు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న వారిపై దృష్టి కేంద్రీకరించాలని పాఠశాల యాజమాన్యాలు కోరుతున్నాయి.

అ'పూర్వ' విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- **-32 సంవత్సరాల తరువాత..**

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 23:

32 సంవత్సరాల తర్వాత బేతెల్ గ్రేస్ రెసిడెన్షియల్ స్కూల్ లో 1993-94 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ స్నేహ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎంతో ఆనందోత్సాహాలతో పాల్గొని తమ బాల్య జ్ఞాపకాలు, పాఠశాల రోజుల మధుర స్మృతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. విద్యార్థి దశలో జరిగిన సరదా సంఘటనలు, పాఠశాలలో గడిపిన మరపురాని క్షణాలను గుర్తు చేసుకుంటూ పాత స్నేహితులు ఆనందంగా ముచ్చటించారు. అలాగే తమకు ఎంతో ఇష్టమైన ఉపాధ్యాయులను స్మరించుకుని, వారు అందించిన విద్య, మార్గదర్శకత్వం, విలువలను కృతజ్ఞతతో గుర్తు చేసుకున్నారు. ఈ స్నేహ సమ్మేళనం పాత అనుబంధాలను మరింత బలపరచడంతో పాటు, మధుర జ్ఞాపకాలను మళ్లీ సజీవం చేసిన ప్రత్యేక సందర్భంగా నిలిచింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను కొనసాగించాలని పూర్వ విద్యార్థులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

టెన్త్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు పూర్వ విద్యార్థుల ప్రోత్సాహం

- **డీఎంహెచ్ స్కూల్లో 18 మంది విద్యార్థులకు నగదు సహాయం**

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 23:

విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలో ప్రస్తుతం పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు నగదు సహాయం చేసి ప్రోత్సహించారు. వివరాల్లోకి వెళితే..స్థానిక దానవాయిపేట మున్సిపల్ హైస్కూల్లో 198485 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు సమాలోచన చేసి 202526 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘంలో ఇటీవలే మహేష్ అనే వ్యక్తి మరణించారు. ఆయన జ్ఞాపకార్థం పూర్వ విద్యార్థులు అందరూ కలసి పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 548 మార్కులు సాధించిన విద్యార్థికి రూ 4000, 530 మార్కులు సాధించిన విద్యార్థికి రూ.3000, 510 మార్కులు సాధించిన విద్యార్థికి రూ.2000, పాసైన ప్రతి ఒక్కరికి రూ .500లు చొప్పున ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కొమ్ము పాపారావు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు ఏదో ఒకటి చేయాలన్న తపన పూర్వ విద్యార్థులుగా తమలో ఉందని గతంలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది తమ మిత్రుడి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎండీ గౌస్ మోహిద్దీన్, ఎన్ వెంకన్న, జీ అన్నవరం, దయానిధి, ఎండీ అహ్మద్ వల్లి, ఎం గోవింద్, పీ సూర్యనారాయణ, ముత్తిన శ్రీను, కే రాంబాబు, సుజాత, మేడపురెడ్డి వెంకటేశ్వరరావు, ఇబ్రహీం, మాపూరి శ్రీనివాస్, అహ్మద్ జామా, మోహన్ హరి, ఏ శివప్రసాద్, ఏ పార్థసారథి, ఎస్ కే జాఫర్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఇర్మలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

రేపటి పీజీఆర్ఎస్ వేదిక మార్పు

- ఆనం కళా కేంద్రంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ వెల్లడి

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 23:

నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈ నెల 25న సోమవారం నిర్వహించనున్న ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని ఆనం కళాకేంద్రానికి మార్చినట్లు కమిషనర్ రాహుల్ మీనా ఓ ప్రకటనలో వెల్లడించారు. కావున నగర ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు అందజేయడానికి ఆనం కళా కేంద్రానికి రావలసిందిగా సూచించారు. తదుపరి సోమవారం (జూన్ 1) నుంచి పీజీఆర్ఎస్ కార్యక్రమం యథావిధిగా నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించబడుతుందని కమిషనర్ తెలిపారు.

నేడు రాజమహేంద్రవరం రానున్న ఉప ముఖ్యమంత్రి

- వివరాలు వెల్లడించిన మంత్రి కందుల దుర్గేష్

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 23:

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేడు (ఆదివారం) తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రం రాజమహేంద్రవరం రానున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మీడియాకు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆదివారం రాత్రి రాజమండ్రిలోనే బస చేస్తారన్నారు. అనంతరం ఈ నెల 25న సోమవారం ఉదయం నుండి ఉప ముఖ్యమంత్రి వివిధ ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా రాబోయే గోదావరి పుష్కరాల ఏర్పాట్లను ఉప ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించనున్నారని మంత్రి కందుల దుర్గేష్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్ కీర్తి, కమిషనర్ రాహుల్ మీనా

- నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం
- శానిటేషన్ సిబ్బందితో జెండా ఊపి ప్రారంభించిన అధికారులు
- "ఆపరేషన్ క్లీన్ స్వీప్"తో పారిశుద్ధ్యం మెరుగు: జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి
- పరిశుభ్రమైన రాజమహేంద్రవరం నిర్మాణమే లక్ష్యం : కమిషనర్ రాహుల్ మీనా

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 23:

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" పేరిట నేటి నుంచి జూన్ 20 వరకు నాలుగు వారాల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయం నుంచి ఆనం కళాకేంద్రం మీదుగా గోదావరి రైల్వే స్టేషన్ వరకు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని కమిషనర్ రాహుల్ మీనాతో కలసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బందితో జెండా ఊపి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం విశేషం. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో కలసి రోడ్లపై ఉన్న చెత్తను చీపురు పట్టి శుభ్రం చేశారు. బహిరంగ మలమూత్ర విసర్జనను అరికట్టేందుకు ప్రజలకు అవగాహన కల్పించేలా వాల్ పెయింటింగ్స్ చేపట్టారు. అనంతరం కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ..'స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర' స్ఫూర్తితో జిల్లాలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" డ్రైవ్‌ను పకడ్బందీగా అమలు చేయనున్నట్లు తెలిపారు. నెల రోజుల పాటు నగరాలు, పట్టణాలలోని పరిసరాలను శుభ్రం చేయడం, ప్రజలను భాగస్వామ్యం చేయడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఇందులో భాగంగా తొలి వారం రెడ్ స్పాట్లు, ఎల్లో స్పాట్లను ప్రత్యేకంగా గుర్తించి, వాటిని పూర్తి స్థాయిలో క్లియర్ చేయడం జరుగుతుందన్నారు. రెండో వారం నగరంలోని ప్రధాన డ్రెయిన్లు, సైడ్ డ్రెయిన్లలో పేరుకుపోయిన పూడిక, వ్యర్థాలను తొలగించేందుకు ఉద్ధృతంగా పనులు చేపడతామని వివరించారు. మూడవ వారంలో చెత్త ఎక్కువగా ఉత్పత్తి అయ్యే మార్కెట్లు, వాణిజ్య ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అక్కడ పేరుకుపోయిన చెత్తను పూర్తి స్థాయిలో తొలగించడం ద్వారా పరిసరాల స్వచ్ఛతను కాపాడుతామన్నారు. నాల్గవ వారం నగరంలోని సామూహిక మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ఈ డ్రైవ్‌లో రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ అద్భుతమైన ప్రతిభ కనబరచి.. రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకు నగర పౌరుల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. అలాగే వ్యర్థాల వర్గీకరణపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని.. ఇంటింటికి వచ్చే వాహనానికి తడిచెత్త, పొడిచెత్తను వేరు చేసి అందించాలని కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు. కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ.. నగర ప్రజల ఆరోగ్యం, నగర సుందరీకరణే ధ్యేయంగా ఈ "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది కేవలం ఒక్క రోజు కార్యక్రమం కాదని, నగర వ్యాప్తంగా ప్రతి వీధి, ప్రతి వార్డు పరిశుభ్రంగా మారేంత వరకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిరంతరాయంగా కొనసాగుతుందన్నారు. రాజమహేంద్రవరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా నగర ప్రజలు కూడా తమ ఇళ్లను, వ్యాపార సంస్థలను శుభ్రంగా ఉంచుకుంటూ, చెత్తను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా ప్రజారోగ్య కార్మికులకు అందించాలని సూచించారు. అలాగే అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరూ భాగస్వాములై "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్ వెంకట రమణ, సెక్రటరీ జీ శైలజవల్లి, ఎస్ఈ రీటా, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, ఎంహెచ్ఓ వీ వినూత్న, మేనేజర్ అబ్దుల్ మలిక్, వివిధ కార్పొరేషన్ ల డైరెక్టర్లు యానాపు యేసు తదితరులు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్లీన్ ఏలూరు జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి

- జిల్లాలో సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమానికి 4 వారాలపాటు స్పెషల్ డ్రైవ్
- రోడ్లపై చెత్తలేకుండా పరిశుభ్రంగా ఉండాలి-రోడ్లపై పరిశుభ్రత స్పష్టంగా కనిపించాలి

ఏలూరు, మే, 23 (మనసులో మాట)

రోడ్లపై పరిశుభ్రత స్పష్టంగా కనిపించేలా క్లీన్ ఏలూరు జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఏలూరులోని 1వ డివిజన్లలోని కోడెల రోడ్డులో కమ్యూనిటీ హాలు వద్ద సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రత గురించి కలెక్టర్, ఎమ్మెల్యే ప్రజలకు అవగాహన కలిగించారు. కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆపరేషన్ కార్యక్రమాన్ని ఈనెల 22వ తేదీ నుండి జూన్ 20వ తేదీ వరకు నాలుగు వారాలు పాటు జిల్లాలో చేపట్టడం జరుగుతుందన్నారు. స్వర్ణఆంధ్రస్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో నాలుగు వారాలు పాటు ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా ఈనెల 22వ తేదీ నుండి జూన్ 20వ తేదీ వరకు నాలుగు వారాలపాటు పారిశుధ్య పనులు ముమ్మరంగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో పారిశుద్ధ్య పరిస్థితులను ముఖ్యంగా పట్టణ

ప్రాంతాలలో మరింత మెరుగు పరిచేందుకు పరిసరాల్లో పేరుకు పోయిన చెత్తను తొలగించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మొదటి వారం మే 22వ తేదీ నుండి 28వ తేదీ వరకు వారం రోజులు పాటు రెడ్/ యెల్లో స్పాట్లు & రోడ్ల శుభ్రత కార్యక్రమం, 2వ వారంలో భాగంగా మే 29వ తేదీ నుండి జూన్ 4వ తేదీ వరకు వర్షపు నీటి కాలువలు, నల్లాలు పూడిక తీసి శుభ్రం చేయడం,వెనుక

సందులు శుభ్రం, 3వవారంలో భాగంగా జూన్ 5వ తేదీ నుండి జూన్ 11వ తేదీ వరకు నివాస, వ్యాపార ప్రాంతాలలో భారీ వ్యర్థాలు తొలగించడం , 4వ వారంలో భాగంగా జూన్ 12వ తేదీ నుండి జూన్ 20వ తేదీ వరకు పబ్లిక్ టాయిలెట్లు & చెత్త హాట్ స్పాట్లు శుభ్రం చేసే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో ప్రతీ నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దరిచేరవన్నారు. ఏలూరు నగరంలోని విలీన గ్రామాలలో సైతం సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమాలతోపాటు డ్రైన్లలో పూడికతీత చేపట్టి రోడ్లపై చెత్త లేకుండా చేస్తామన్నారు. రోడ్లపై చెత్త పేరుకుపోతే అపారిశుద్ధ్యం, దోమలు ప్రబలి ప్రజలు అనారోగ్యాలకు గురవుతారన్నారు. ఇంటికి వచ్చే పారిశుద్ధ్య కార్మికులను పొడి చెత్త, తడి చెత్తలను విడివిడిగా అందించాలని, ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా తమ ఇంటికి వచ్చే చెత్తసేకరణ వాహనానికి అందించాలని, తమ ఇంటి పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని బడేటి చంటి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఖరీఫ్ సాగుకు రైతులు సమాయత్తం కావాలి

- ఏవో సుధా మాధురి
- ఎల్‌నినో ప్రభావంపై అవగాహన
- గడ్డి మందుపై స్టాప్ సేల్ చర్యలు

కిర్లంపూడి (మనసులో మాట) మే 23

కిర్లంపూడి మండలంలోని ముక్కొల్లు,రాజుపాలెం గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఖరీఫ్ సాగు సమాయత్త కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో సుధా మాధురి రైతులకు పలు సూచనలు చేశారు.ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.నీరు విడుదలైన వెంటనే దమ్ములు సిద్ధం చేసుకుని,ఆకు మడులు వేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ సార్వా సీజన్‌లో వెదజల్లు విధానానికి బదులుగా ఎంటీయూ పద్ధతిలో సాగు చేయాలని,నారుమడులు వేసుకుని సాగు ప్రారంభించాలని సూచించారు.రైతులు ఎంటీయూ1318, బిపిటీ3085,స్వర్ణ,సంపద స్వర్ణ వంటి దీర్ఘకాలిక,మధ్యస్థ రకాల వంగడాలను సాగు చేయాలని తెలిపారు.రైతులకు అవసరమైన ఎరువులు యాప్ ద్వారా అందుబాటులో ఉంచుతున్నామని.రైతు కార్డు ద్వారా సకాలంలో ఎరువులు పొందాలని కోరారు.అలాగే పంట కోత అనంతరం పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరించారు.అలాగే మండలంలోని పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేసి, పారాక్వాట్ డైక్లోరైడ్ ఎస్ఎల్ మందు నిల్వ ఉంచిన దుకాణాలకు స్టాప్ సేల్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మొత్తం 475 లీటర్ల మందుపై స్టాప్ సేల్ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆకుల సురేష్,వీఏఏ వర్మ,దేవి తదితరులు పాల్గొన్నారు

ఆపరేషన్ క్లీన్ స్వీప్‌తో తణుకులో పరిశుభ్రత జోష్

తణుకు (మనసులో మాట), మే 23 :

"ఒక రాష్ట్రం - ఒక పరిశుభ్రత లక్ష్యం" అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కొనసాగుతోంది. రాష్ట్రంలోని 123 యు ఎల్ బీల పరిధిలో నిర్వహిస్తున్న ఈ మహా పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా తణుకు పురపాలక సంఘం పరిధిలో విస్తృత స్థాయిలో శుభ్రత చర్యలు చేపట్టారు.తణుకు బైపాస్ రోడ్డులోని ఉమెన్స్ కళాశాల నుండి ఎన్టీఆర్ పార్క్ వరకు ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా పైడిపర్రు ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి తేతలి వైజంక్షన్ వరకు రోడ్లు,డ్రైన్లు,పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా శుభ్రమైన రోడ్లు,పరిశుభ్రమైన డ్రైన్లు,ఆరోగ్యకరమైన పరిసరాలు ప్రతి ఒక్కరి బాధ్యత అని కూటమి నాయకులు పేర్కొన్నారు.ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్,ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎన్.సీతారామరాజు పాల్గొని స్వయంగా శ్రమదానం చేశారు.చెత్తతొలగింపు,డ్రైన్ల శుభ్రత కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.

భారీ ఉష్ణోగ్రతలు.. జాగ్రత్త!

- విద్యుత్తు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు
- భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా నగరానికి అదనంగా అయిదు సబ్ స్టేషన్లు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 23:

ప్రస్తుత ఎండల తీవ్రత దృష్ట్యా అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం రానున్న వారం రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింత అధికంగా నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న పిల్లలు, వృద్ధులు ముఖ్యంగా డీహైడ్రేషన్‌కు గురి కాకుండా తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలని కోరారు. నగరంలో ఇటీవల 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదైందని, ఇది అత్యంత ఆందోళనకర పరిస్థితి అన్నారు. ఎండల తీవ్రత కారణంగా నగరంలో విద్యుత్తు వినియోగం సాధారణ స్థాయితో పోలిస్తే మూడు నుంచి నాలుగు రెట్లు పెరిగిందని తెలిపారు. ఇళ్లలో ఎయిర్ కండిషనర్లు, కూలర్లు, వాణిజ్య సంస్థల్లో భారీ స్థాయిలో విద్యుత్తు వినియోగం జరగడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు అధిక లోడును భరించలేక పలుచోట్ల ట్రిప్ అవుతున్నాయని వివరించారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు విద్యుత్తు శాఖ అధికారులు రాత్రింబవళ్లు పనిచేస్తున్నారని చెప్పారు. విద్యుత్తు శాఖ ఉన్నతాధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ ఎక్కడ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వాసు తెలిపారు. రాత్రి వేళల్లో కూడా ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందిస్తూ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, విద్యుత్తు పునరుద్ధరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రస్తుత సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందుగానే చర్యలు ప్రారంభించిందని వెల్లడించారు. నగరంలో భవిష్యత్తులో విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా అదనంగా ఐదు సబ్‌స్టేషన్ల ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేసి టెండర్లు కూడా ఓపెన్ చేసినట్లు తెలిపారు. వాటిలో రెండు సబ్ స్టేషన్లకు ఇప్పటికే క్లియరెన్స్ లభించిందని, మిగిలిన వాటికి జైలు శాఖ, పోలీసు శాఖ, ఎస్పీవీటీ కళాశాల సంబంధిత అనుమతులు త్వరలో రానున్నాయన్నారు. ఈ ఐదు సబ్ స్టేషన్లు పూర్తయిన తర్వాత భవిష్యత్తులో విద్యుత్తు వినియోగం మరింత పెరిగినా నగరంలో ట్రాన్స్‌ఫార్మర్లు ట్రిప్ అవ్వకుండా, నిరంతర విద్యుత్తు సరఫరా అందేలా బలోపేతమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. గత వారం రోజులుగా ప్రజలు ఎదుర్కొన్న అసౌకర్యానికి కూటమి ప్రభుత్వం తరపున క్షమాపణలు తెలుపుతూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. మరో ఐదు రోజుల తర్వాత ఎండల తీవ్రత తగ్గుముఖం పట్టే అవకాశముందని, పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా అప్రమత్తంగా ఉందని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా శాశ్వత చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు.

వేసవి తీవ్రతను ఎదుర్కొనేందుకు..

రాజమహేంద్రవరం నగరంలో 39 చలివేంద్రాలు ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం (మనసులో మాట) , మే 23:

మండుతున్న ఎండలు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తి నివారణకు రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని 39 ప్రాంతాల్లో ప్రత్యేకంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు చల్లని, స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు బస్ స్టాండ్లు, మార్కెట్లు, ప్రధాన జంక్షన్లు, రద్దీ ప్రాంతాల్లో ఈ సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. నగరంలో పుష్కర్ ఘాట్, కంబాల చెరువు జంక్షన్, కోటిపల్లి బస్టాండు, రైల్వే స్టేషన్ రోడ్డు, లాలాచెరువు, మోరంపూడి జంక్షన్, శ్యామల నగర్, సీతంపేట, గోకవరం బస్టాండు, ఆవ రోడ్డు తదితర ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా చల్లని తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. "నీరు జీవానికి ఆధారం... శుద్ధమైన నీరు ఆరోగ్యానికి బలం" అనే సందేశంతో ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. వేసవి కాలంలో హీట్ స్ట్రోక్ వంటి ప్రమాదాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలని, ఓఆర్ఎస్, మజ్జిగ, కొబ్బరి నీరు, పండ్ల రసాలు తరచుగా తీసుకోవాలని

సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు వీలైనంత వరకు ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లైట్ కలర్, పలుచని పత్తి దుస్తులు ధరించడం ద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, బహిరంగ ప్రదేశాల్లో పని చేసే వారిపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, డీహైడ్రేషన్, అధిక శారీరక శ్రమ, మద్యం వంటి వాటికి దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. హీట్ స్ట్రోక్ లక్షణాలైన అధిక శరీర ఉష్ణోగ్రత, తలనొప్పి, తల తిరగడం, అధిక చెమటలు లేదా పొడి చర్మం, వాంతులు, బలహీనత వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సహాయం పొందాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 104 కు కాల్ చేయాలని సూచించారు. "నీరు తాగండి... ఆరోగ్యంగా ఉండండి... జీవితాన్ని రక్షించండి", "ఎండలను జయిద్దాం - ఆరోగ్యాన్ని కాపాడుకుందాం", "హీట్ స్ట్రోక్ నివారణే ఉత్తమ రక్షణ" అనే సందేశాలతో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.

మండపేటలో ఆపరేషన్ క్లీన్ స్వీప్.....

మండపేట (మనసులో మాట) మే 23

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మండపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8 గంటలకు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు.స్వచ్ఛాంధ్ర మిషన్ డైరెక్టర్ సలాది పట్టాభిరామయ్య, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డి. వెంకటరావు,మండపేట పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్,రాజమహేంద్రవరం మునిసిపల్ రీజినల్ డైరెక్టర్ సి.హెచ్.నాగ నరసింహారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కమీషనర్ టి.వి. రంగారావు ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు సెక్రటరీలు, మెప్మా సిబ్బంది కలిసి మున్సిపల్ ఆఫీస్ నుండి బస్ స్టాండ్ మీదుగా రాజారత్న జంక్షన్ వరకు రోడ్లను శుభ్రం చేశారు.స్పెషల్ ఆఫీసర్ నాగ నరసింహారావు బస్ స్టాండ్‌లోని వాల్ పోస్టర్లను తొలగించి, పబ్లిక్ టాయిలెట్స్, ఫుడ్ కోర్టులను పరిశీలించారు. నిర్వాహకులకు శుభ్రతపై పలు సూచనలు చేశారు. రెడ్ స్పాట్స్, అనధికార వాల్ పోస్టర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని శానిటేషన్, ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాబోయే 4 వారాల్లో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కింద చేపట్టాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్, ఆర్వో మాచిరాజు రవి, ఆర్ ఐ కొత్తపల్లి సత్తిబాబు,శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు,టీపీవో రమ్య, మేనేజర్లు దంటు శ్రీనివాస్, శ్రీనివాస్ ఇంజనీర్లు పవన్, అనుష, స్వర్ణ వార్డు సెక్రటరీలు పాల్గొన్నారు.

విద్యుత్తు కోతలతో అల్లాడుతున్న గ్రామాలు

- లో హై వోల్టేజీతో ఫ్యాన్లు, టీవీలు దగ్ధం
- వడ్లమూరు ఎంపీటీసీ మధు

మండపేట (మనసులో మాట), మే 23:

అసలే వేసవి ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే దీనికి విద్యుత్తు కోతలు తోడయ్యాయని వడ్లమూరు ఎంపీటీసీ పలివెల మధు అన్నారు. కపిలేశ్వరపురం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్తు శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎటువంటి షెడ్యూల్, ముందస్తు సమాచారం లేకుండా ఇష్టానుసారంగా కరెంటు కోతలు విధిస్తుండటంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఒకసారి లో, మరోసారి హై వోల్టేజీతో నష్టపోతున్నరని వాపోయారు. లో వోల్టేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచి పాత లైన్లు మార్చాలని డిమాండ్ చేశారు. సమస్యను త్వరగా పరిష్కరించకపోతే మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఏకమై విద్యుత్తు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు.

అక్రమ పశువుల రవాణాపై ఉక్కుపాదం

- అడ్డతీగల సర్కిల్ పోలీసుల ప్రత్యేక నిఘా-
- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : సీఐ ఎం. గజేంద్ర కుమార్

రంపచోడవరం(మనసులో మాట)మే 23

పోలవరం జిల్లా అడ్డతీగల మండలం అడ్డతీగల పోలీస్ సర్కిల్ పరిధిలో ఎవరైనా పశువుల అక్రమ రవాణా కొనసాగించినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని అడ్డతీగల సీఐ ఎం గజేంద్ర కుమార్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అమిత్ భర్దర్ వారి ఆదేశములు మేరకు భక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణా, జంతువులపై క్రూరత్వం మరియు చట్ట విరుద్ధ కార్యకలాపాల నియంత్రణకు అడ్డతీగల సర్కిల్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. గౌరవ హైకోర్టు, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చెక్ పోస్టులు, ప్రధాన రహదారుల మరియు సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. గజేంద్ర కుమార్ తెలిపారు. పశువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ పశువుల రవాణా, జంతువులపై క్రూరత్వం లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐ ఎం. గజేంద్ర కుమార్ విజ్ఞప్తి చేశారు.

పేదరికాన్ని తరిమికొట్టేది విద్య

- ఎమ్మెల్సీ గోపి మూర్తి

తాడేపల్లిగూడెం, (మనసులో మాట) మే 23:

పేదరికం తరిమికొట్టేది విద్య మాత్రమేనని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుడు గోపి మూర్తి అన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం పెంటపాడు ప్రభుత్వ పోస్ట్ బేసిక్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను , తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గోపి మూర్తి మాట్లాడుతూ పది తరాల పేదరికం నిర్మూలించేది విద్య మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాలు సువర్ణాక్షరాలతో లిఖించబడ్డాయని తెలిపారు. తద్వారా ప్రైవేట్ పాఠశాలల ప్రచార హోరుకు చెక్ పడిందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను పెద్ద పెద్ద పేపర్లలో అడ్వర్టైజ్మెంట్ల రూపంలో బహిర్గతం చేసిన ఘనత మంత్రి లోకేష్ కే దక్కుతుందన్నారు. పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని ప్రోత్సహించి, మంచి ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి మాట్లాడుతూ వంద రోజుల ప్రణాళికతో విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనలో ఉపాధ్యాయులు కృషి అభినందనీయం అన్నారు. తాము ఉన్నత స్థితిలో ఉండటానికి శ్రమించిన తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులనే విద్యార్థులు గుర్తించుకుంటారని తెలిపారు. ప్రతీ విద్యార్థి జీవితంలో ఈ కార్యక్రమం స్వీట్ మెమోరీగా నిలుస్తుందన్నారు. ఇటువంటి కార్యక్రమం నిర్వహించిన యూటీఎఫ్ ను అభినందించారు. డీవైఈవో రామాంజనేయులు, ఎంఈవో1 ఎం శ్రీనివాస్, ఎంఈవో2 రామకృష్ణ, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరాజు మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆగస్టు 21, 22, 23 తేదీల్లో "సమాధాన్ సమరోహ్" నిర్వహణ

- సుప్రీం కోర్టు ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా రాజీ కేసుల పరిష్కారానికి సదావకాశం
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 23:

"ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులోకి" అనే లక్ష్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న "సమాధాన్ సమరోహ్" ఆగస్టు 21, 22, 23 తేదీల్లో నిర్వహించ నున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ఒక ప్రకటనలో తెలియజేశారు. "సమాధాన్ సమరోహ్" మధ్యవర్తిత్వం ద్వారా వివాదాల పరిష్కారం, దేశ వ్యాప్తంగా వివాదాలలో సామరస్య సాధన కోసం భారత సుప్రీం కోర్టు చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించేందుకు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించ బడనున్నదని తెలియజేశారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమం ఆగస్టు 21, 22, 23 తేదీలలో సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, కక్షిదారులు ఈ సదావకాశాన్ని వినియోగించుకుని తమ కేసులను పరస్పర అవగాహనతో రాజీ మార్గం ద్వారా త్వరితగతిన పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కోరింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని కక్షిదారులు, సంబంధిత న్యాయవాదులు మరిన్ని వివరాల కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని తెలియజేశారు. హెల్ప్ లైన్ నెంబర్లు..0112311 6464, 0112311 6465 లలో సంప్రదించాల్సిందిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు.

భూ రీసర్వే పనితీరును పర్యవేక్షించిన తహశీల్దారు విద్యాపతి

అయినవిల్లి (మనసులోమాట) మే23

అయినవిల్లి మండలంలో జరుగుతున్న రీ సర్వే పనులను తహశీల్దారు విద్యాపతి శనివారం స్వయంగా పరిశీలించారు. సిరిపల్లి,వీరవల్లిపాలెం గ్రామాలకు తహశీల్దారు విద్యాపతి స్వయంగా వెళ్ళి పరిశీలించారు. రీసర్వే ఏవిధంగా చేస్తున్నారు ఇంకా ఎన్ని పెండింగ్లో ఉన్నయి అని విఆర్ఓలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్నవన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని వి ఆర్వోలను ఆదేశించారు. అలాగే అయినవిల్లి లంకలో ఇటీవల అగ్నిప్రమాదంలో ఇల్లు పూర్తి గా కాలిపోయి కట్టుబట్టలతో ఉన్న బాధితరాలు జిత్తుక శాంతి ఆమె ఇద్దరు కుమారులను తహశీల్దారు పరామర్శించారు. ప్రభుత్వ పరంగా అందించే రేషన్ నిత్యవసర వస్తువులు నగదు అందాయా అని అడిగి తెలుసుకున్నారు.

మొబైల్ చోరీ కేసులో ముద్దాయికి ఒక సంవత్సరం జైలు శిక్ష

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 23:

వాకింగ్ చేస్తున్న వ్యక్తి చేతిలోని మొబైల్ లాక్కుని పరారైన కేసులో సదరు ముద్దాయికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిర్యాదిదారు గిట్ట చిరంజీవి రాజు ఈ నెల 12వ తేదీ తెల్లవారు జామున 5 గంటల సమయంలో వీఎల్ పురం నుండి ఆర్సీఆర్బీ బ్రిడ్జి వైపు వాకింగ్ నిమిత్తం వెళుతుండగా, ఉదయం సుమారు 5:30 గంటల సమయంలో కోటిపల్లి బస్టాండు సమీపానికి చేరుకోగా, వెనుక నుండి మోటార్ సైకిల్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఫిర్యాదిదారు చేతిలో ఉన్న వివో బ్లూ కలర్ మొబైల్ ఫోన్‌ను బలవంతంగా లాక్కొని పరారయ్యారు. ఈ ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి టూ టౌన్ ఎస్సై జోషి కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు నిర్వహించారు. న్యాయ స్థానంలో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. తదుపరి విచారణలో 5వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బీవీ మోహనరావు ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించారు. మెజిస్ట్రేట్ సీ జానకి విచారణ అనంతరం ముద్దాయి పై నేరం రుజువైనందున ఏ2 ముద్దాయికు ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడడంలో ప్రాసెక్యూషన్ తరుపున వాదించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బీవీ మోహనరావుని, కేసు ట్రయల్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన ప్రస్తుత టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎస్ శివ గణేష్ ని, అలాగే కోర్టు పీసీ పీ రాజశేఖర్ ని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.

యోగా మాసం కార్యక్రమాలను విజయవంతం చేయాలి

- **కలెక్టరేట్‌లో యోగా మాసం గోడ ప్రతుల ఆవిష్కరణ**
- **జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్**

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 23:

అంతర్జాతీయ యోగా దినోత్సవం-2026 సందర్భంగా నిర్వహించనున్న యోగా మాసం కార్యక్రమాలకు సంబంధించిన కర్టెన్ రైజర్ ఈవెంట్‌ను జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ వై మేఘ స్వరూప్, డీఆర్వో టీ సీతారామమూర్తి, జిల్లా ఆయుష్ వైద్య అధికారి డాక్టర్ కేసీహెచ్ రమేష్, కలెక్టరేట్ ఏఓ మహమ్మద్ అలీ తదితరులు యోగా మాసం గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేసీ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ యోగా మాసం కార్యక్రమాలను ప్రజలందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రత్యేక యోగా కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. అలాగే మే 31 నుంచి 14 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా వివిధ యోగా మాసం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజల్లో యోగాపై అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా ఎంతో ఉపయోగకరమని అన్నారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్య అధికారి కేసీహెచ్ రమేష్, అంతర్జాతీయ యోగా జడ్జి కేఎన్‌వీ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోటనందూరు మండలంలో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం

కోటనందూరు(మనసులో మాట) మే 23

కోటనందూరు మండలంలో శనివారం మధ్యాహ్నం భారీ ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో గత కొంతకాలంగా వేసవితాపముతో అల్లాడుతున్న ప్రజలు సేద తీరారు. అయితే భారీ ఈదురు గాలులకు కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. ఇండుగపల్లి గ్రామంలో 10, కోటనందూరు లో 10, ఎస్ఆర్ పేట 5,పి కొట్టాం 6, కే ఏ మల్లవరంలో 6 ,బిళ్లనందూరు లో 2 నేల కొరిగినట్లు ప్రాథమిక సమాచారముగా ఎలక్ట్రికల్ ఏఈ వెంకట రమణ తెలియజేశారు. 11 కేవీ లైన్లు డామేజ్ అయినట్లు తెలియజేశారు. ఈదురుగాలులకు అనేక వృక్షాలు నేలకొరగగా, రైతుల పశువుల మకాములలో పశువుల కోసం ఉంచుకున్న వరి గడ్డి కూడా ఈదురుగాలులకు ఎగిరిపోయింది. దీనివలన పశువులు మేపుతున్న రైతులు నష్టపోయారు. అల్లిపూడి గ్రామంలో సుమారు 20ఎకరాలు అరటి తోట నేలకొరిగినట్లు స్థానికులు తెలియజేశారు.

సమాజంలో నిరాదరణకు గురైన కుటుంబాలకు

అండగా నిలవాలి

రాజమహేంద్రవరం ప్రతినిధి (మనసులో మాట), మే 23:

సమాజంలో ఇంకా నిరాదరణకు గురై ప్రభుత్వ సంక్షేమ పథకాల పరిధికి పూర్తిగా చేరని పేద కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ కడియం గ్రామంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పీ4 కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరితో కలసి ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ ఇంకా అనేక కుటుంబాలు విద్య, వైద్యం, గృహ వసతి, జీవనాధార అంశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అలాంటి కుటుంబాలను గుర్తించి "బంగారు కుటుంబాలు"గా దత్తత తీసుకుని మార్గదర్శకులుగా నిలవడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని కొనియాడారు. కడియం మండలంలో గుర్తించిన 34 బంగారు కుటుంబాలకు గ్రామానికి చెందిన 34 మంది మార్గదర్శకులుగా ముందుకు వచ్చి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు.

సమాజానికి మేలు చేసే కార్యక్రమాల కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనవసర ఖర్చులు, దుబారా వ్యయాలను తగ్గించి, వాటిలో కొంత భాగాన్ని పేద కుటుంబాల సంక్షేమానికి వినియోగిస్తే సమాజంలో గొప్ప మార్పు తీసుకురాగలమన్నారు. ముఖ్యంగా ధూమపానం వంటి అలవాట్లు ఆరోగ్యానికి హానికరమని, సిగరెట్ తాగడం వల్ల వచ్చే పొగ కారణంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాంటి అలవాట్ల పై ఖర్చు చేసే డబ్బును అవసరమైన కుటుంబాల కోసం వినియోగిస్తే అది నిజమైన మానవతా సేవ అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కడియం తహసీల్దార్ ఎం సునీల్ కుమార్ ఒక విద్యార్థి ఉన్నత విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. విద్య, వైద్యం, గృహ నిర్మాణం, జీవనాధారం వంటి అవసరాల మేరకు ప్రతి కుటుంబానికి చేయూత అందించాలనే దృక్పథంతో మార్గదర్శకులు ముందుకు రావాలని సూచించారు.

రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ పీ4 కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంగా తీర్చిదిద్దాలని కోరారు. రూరల్ నియోజకవర్గంలో సుమారు 13 వేల బంగారు కుటుంబాలను గుర్తించి, అందులో 7 వేల కుటుంబాలను ఇప్పటికే మార్గదర్శులతో అనుసంధానం చేసినట్లు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ ఆదాయంలో కొంత భాగాన్ని పేదల అభ్యున్నతికి వినియోగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన సేవలు అందుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ విద్యా సంస్థల్లో చేర్పించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వంటి అనేక సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, వైస్ ఎంపీపీ పంతం గణపతి, కడియపులంక సొసైటీ అధ్యక్షుడు గట్టి నరసయ్య, నర్సరీ రైతులు, వివిధ పార్టీల నాయకులు గట్టి సుబ్బారావు, వెలుగుబంటి నాని, పుల్లా రామారావు, పాతంశెట్టి రాంజీ, ముద్రగడ జెమ్మి, బోరుసు సుబ్రహ్మణ్యం, మల్లు శివ, చెల్లుబోయిన శ్రీనివాస్, మార్గాని ఏడుకొండలు, చిరుకూరి ప్రభాకర్, పుల్లా ఆంజనేయులు, పుల్లా పెద్ద సత్యనారాయణ, ఎంపీడీఓ కే రమేష్, తహసీల్దారు సునీల్, వివిధ శాఖల అధికారులు మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మార్గదర్శకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తూర్పు గోదావరి జిల్లాలో

"యోగ మాసం"కు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు

- **జిల్లా వ్యాప్తంగా "యోగ మాసం" కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలి**
- **ఈ నెల 25 నుండి జూన్ 10 వరకు మండల, జిల్లా స్థాయిల్లో యోగా పోటీలు**
- **"వై-బ్రేక్ యోగా" ద్వారా యోగాను దైనందిన జీవితంలో భాగం చేయడమే లక్ష్యం**
- **జిల్లా ఆయుష్ వైద్య అధికారి డాక్టర్ కేసీహెచ్ రమేష్**

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 23:

అంతర్జాతీయ యోగా దినోత్సవం-2026 నిర్వహణకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఆయుష్ శాఖ డైరెక్టర్ అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేసినట్లు జిల్లా ఆయుష్ వైద్య అధికారి డాక్టర్ కేసీహెచ్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ "యోగ మాసం" కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ విభాగం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఈ నెల 20 నుండి జూన్ 21 వరకు "యోగ మాసం" నిర్వహించనున్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, విశ్వ విద్యాలయాలు, మండల కార్యాలయాల్లో ప్రతి రోజూ ఒక గంట యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో "వైబ్రేక్ యోగా" కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. "వైబ్రేక్ యోగా" కార్యక్రమం ద్వారా యోగాకు ఎందుకు బ్రేక్ ఇవ్వకూడదు అనే విషయాన్ని ప్రస్తావిస్తూ

ప్రతి రోజు యోగాను ఆచరించడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ నెల 25 నుండి జూన్ 10 వరకు మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో యోగా పోటీలు నిర్వహించ బడతాయని, యోగా శిక్షకుల గుర్తింపు, నియామకం, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం వంటి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి యోగా ప్రాధాన్యంపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నారని తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన యోగా మాసం కార్యక్రమాల ప్రభావంపై అధ్యయనం నిర్వహించి, ఈ ఏడాది మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో భాగంగా జూన్ 10 నుండి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 150 ఆయుష్ డిస్పెన్సరీల ప్రారంభోత్సవాలు, 6 సమగ్ర ఆసుపత్రులు, 3 కళాశాలలకు శంకుస్థాపనలు చేపట్టనున్నట్లు తెలిపారు.

జూన్ 21న అమరావతి ఏపీసీఆర్‌డీఏ కార్యాలయంలో రాష్ట్ర స్థాయి ప్రధాన యోగా కార్యక్రమం, అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా యోగా కార్యక్రమం నిర్వహించబడుతుందని, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో నిర్వహించే యోగా మాసం కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, యువత చురుకుగా పాల్గొని యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా ఆయుష్ వైద్య అధికారి రమేష్ కోరారు.